విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు,మంగళవారం 27, ఫిబ్రవరి, 2024

చంద్రబాబుతోనే బీసీల అభివృద్ధి- జయహో బీసీ సభలో పలువురు వక్తలు

విశాలాంధ్ర -నంద్యాల: రాష్ట్రంలో బీసీల అభివృద్ధి తెలుగు దేశం పార్టీ , చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని, బీసీ లంటే తెలుగుదేశం, టీడీపి అంటే బీసీలని తెలుగుదేశం వెంటనే బీసీలున్నారని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఫరూక్ మాట్లాడుతూ జగన్ రాజధాని లేకుండా చేశారని, రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టాలంటే రాజధాని ఏదని అడుగుతున్నారని, వచ్చే ఎన్నికలకు సమయాత్తం కావాలని, జగనన్న మందు తాగొద్దు, దుర్మార్గులకు ఓటు వేయాలా, ఎవరికీ సిద్ధం, పోలీసుల ద్వారా టీడీపీ ఫ్లెక్సీ లు తొలగిస్తున్నారని,అభివృద్ధి, సంక్షేమం కావాలంటే టీడీపీ రావాలి చంద్రబాబు నాయుడు సీఎం కావాలన్నారు. కాపులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడుదన్నారు. మసీదులకు చంద్రబాబు నాయుడు సీఎం గా ఉన్నపుడు నిదులిచ్చారన్నారని, ఆ నిధులివ్వాలని వైసిపీ ఎమ్మెల్యే లను నిలదీయాలని ఎన్ ఎం డి ఫరూక్ అన్నారు. టీడీపీ హయాంలోనే బీసీలకు రాజకీయంగా, సామజికంగాను, వారికీ రిజర్వేషన్లు కల్పించారు అన్న స్వర్గీయ ఎన్ టి ఆర్ దని నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు.జగన్ వచ్చాక రాష్ట్రంలో విధ్వంసం పాలన సాగుతుంది... జగన్ పాలనలో నిరుద్యోగం పెరిగింది... కేవలం ఎన్నికలు స్టాంటుగాడి ఎస్సీ విడుదల చేసి ఆరు వేలు ఉద్యోగాలు ఇస్తున్నట్లు పోజులు కొడుతున్నారని, రాష్ట్రంలో పరిశ్రమలు రావడం లేదని, చంద్రబాబు నాయుడు జిల్లా కు పరిశ్రమలు తెచ్చారన్నారు. శ్రీశైలం నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థులుగా మేము ఉండటానికి కారణం బిసిలు ఎస్ సి ఎస్టీ మైనార్టీలు, పార్టీ కార్యకర్తలు, నాయకులే నన్నారు.. టీడీపీకి వెన్నముక బీసీలని, అందరం కలిసి ముందుకు సాగుదామని, తెలుగుదేశం పార్టీని గెలుపుంచుకుందామన్నారు. అధికారంలోకి వచ్చాక వైసిపీ నాయకులను, తోక ఆడించిన వారి పని పాడుదామని, వైసిపీ జెండా మోసిన వారు కూడా వైసిపీ పైన వ్యతిరేకంగా ఉన్నారన్నారు. అలాంటి వారందరిని కలుపుకొనిపోవాలని, వారిని టీడీపి లోకి తీసుకు రావాలని కార్యకర్తలకు, నాయకులకు బుడ్డా పిలుపునిచ్చారు. బనగానపల్లె నియోజక వర్గం అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ బీసీలకు గుర్తింపు తెచ్చింది స్వర్గీయ నందమూరి తారక రామారావని, తెలుగుదేశం పార్టీ బీసీలకు న్యాయం చేస్తే వైసిపీ బీసీలను అవమాన పరుస్తుందన్నారు. వైసిపీలో ఉన్న బీసీలు టీడీపి లోకి రావాలని చూస్తున్నారన్నారు. బీసీలకు పనిముట్లు ఇవ్వడం జరిగిందన్నారు. దాడులు చేయడం, రాజకీయంగా ఎదుగుతున్న బిసిలను అనగదొక్కుతున్నారని విమర్శించారు. బనగానపల్లె నియోజకవర్గంలో 15 మందిపైన అక్రమ కేసులు పెట్టి, వేధింపులకు గురి చేశారన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికలను ఎదుర్కోవడానికి నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. నంద్యాల లో అభివృద్ధి జరిగిందంటే టీడీపీ హయాంలోనేనన్నారు.కార్యక్రమం లో బీసీ సాధికార సంఘాల నాయకులు తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు ఏవిఆర్ ప్రసాద్ బీసీ సంఘం నాయకులు నాగేశ్వర యాదవ్, బుగ్గ రాముడుతో పాటు పెద్ద సంఖ్యలో బిసి సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కులగణన 95 శాతం పూర్తి

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వే మండలంలో ఇప్పటి వరకు 95 శాతం పూర్తి అయినట్లు ఎంపీడీవో రఘురాం తెలిపారు. సోమవారం మండలంలోని పెద్దయమ్మనూరు గ్రామంలో సర్వే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 20 గ్రామ పంచాయతీల్లో 9,570 కుటుంబాలు ఉండగా 8,943 కుటుంబాల్లోని 23,209 మంది సభ్యులకు కులగణన నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈనెల ఆఖరుకు 100 శాతం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

నీటి కోసం విద్యార్థుల పాట్లు

విశాలాంధ్ర-చాగలమర్రి: మండలంలోని ముత్యాలపాడు ఎస్సీ జీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నీటికోసం పాటు పడుతున్నారు. మధ్యాహ్నం భోజనం సమయంలో తాగేందుకు నీరు సరిగా రాకపోవడంతో పాఠశాల బయట రహదారిపై వచ్చి కుళాయిల వద్ద ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక పాఠశాలలో విద్యార్థు లకు అందించే భోజనం, తాగునీటి విషయంలో ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థి జేఏసీ సంఘం నాయకులు జయరాజు తెలియజేశారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చే శారు.

బీసీజీ అడల్ట్ సర్వేను పూర్తి చేయండి-జిల్లా అధనపు వైద్యాధికారి

విశాలాంధ్ర- రుద్రవరం : బీసీజీ అడల్ట్ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు వైద్యాధికారి శారదాబాయి అన్నారు. సోమవారం మండలంలోని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె త్వరలో చేపట్టబోయే పల్స్ పోలియో చుక్కల ప్రక్రియను పల్స్ పోలియో కేంద్రాల ఏర్పాటు వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు బాబు, వైద్య సిబ్బంది పలువురు ఉన్నారు.

రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు

విశాలాంధ్ర-డోన్‌రూరల్ : రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వస్తుందని డోన్ సివిల్ జడ్జి తంగమని అన్నారు. స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంగణంలో రైల్వే స్టేషన్ మాస్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమైన రైల్వే స్టేషన్లలో డోన్ ఒకటి.రైలు వినియోగదారులకు అమృత్ స్టేషన్ల పథకం కింద కేంద్ర ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్పించనుందని తెలిపారు. నిత్యం రద్దీగా ఉండే రిజర్వేషన్ బోగీలు కాకుండా సామాన్య ప్రయాణికులకు అదనపు బోగీలు ఏర్పాటుకు అనుకూలంగా నిర్ణయం తీసుకుందని దీనివల్ల సామాన్య రైలు ప్రయాణికులకు ఊరట కలుగుతుందని తంగమని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ జయరాం మాట్లాడుతూ డోన్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి 8.64 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధమైందని, రైలు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం ఏర్పాటు చేయడం వల్ల సకల సౌకర్యాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వెంకటరమణ, ఒంటెద్దు కిరణ్, రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి రంగస్వామి, రిటైర్డ్ టీచర్స్ పెన్షనర్స్ సంఘం నాయకులు భాను సింగ్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో టీడీపీ జెండా ఎగురేద్దాం..!

విశాలాంధ్ర-నంద్యాల : తెలుగు దేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమరానికి సంసిద్ధం కార్యక్రమం నంద్యాల పట్టణం నూనెపల్లెలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ వైసీపీ హయాంలో అభివృద్ధి శూన్యమని, తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన అభివృద్ధి పనులకు శిలాఫలకాలు వేసుకుంటూ ఎమ్మెల్యే శిల్పా రవి పబ్బం గడుపుతున్నారని, ఈ రాక్షస పాలన నుండి విముక్తి పొందాలంటే 2024లో టీడీపీ అధికారంలోకి రావాలని అప్పుడే నంద్యాల అభివృద్ధి చెందుతుందన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు రామ చంద్రరావు, ఏవిఆర్ ప్రసాద్, తులసిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌లు మాట్లాడుతూ జగన్ అరాచకాలు ఎక్కువయాయని, ల్యాండ్ మాఫియా, సాండ్ మాఫియా లిక్కర్ మాఫియా రాష్ట్రంలో పెరిగిపోయిందని, సైకో పాలన పోవాలి, సైకిల్ రావాలని వారంతా నినదించారు. జగన్ ఎందుకు దిగిపోవాలి, టీడీపీ రావాల్సిన ఆవశ్యకత ఇంత ఉందొ సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగార్జున, దూదేకుల జైనబి, శ్రీదేవీ, మాజీ కౌన్సిలర్లు శివశంకర్‌యాదవ్, వార్డు ఇంచార్జిలు, నాయుకులు, అభిమానులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో నూనెపల్లె ప్రజలు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : వేసవికాలం దృష్ట్యా ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలో నీటిఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఏవీ రమేష్‌బాబు తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగంటి పోయాయని దీంతో నీటి లభ్యత తక్కువగా ఉందన్నారు. పి.నాగిరెడ్డి పల్లెలో రెండు బోర్లు ఉండగా అవి పనిచేయడం లేదన్నారు.. దీంతో గ్రామానికి చెందిన రైతు బోరును వాడుకుని గ్రామస్తులకు నీరు అందిస్తున్నామన్నారు. పట్టణంలోని బొరుగుల బట్టి, ఆశ్రమ విధులలో నీటి సమస్య ఏర్పడిందని దీంతో గండ్లేరు రిజర్వాయర్ నుంచి వీటిని అందిస్తున్నామన్నారు. నీటి ఎద్దడి నివారణకు రూ .50 లక్షలతో కలెక్టర్ కు సమ్మర్ యాక్షన్ ప్లాన్ పేరిట ప్రణాళికను రూపొందించి ప్రతిపాదనలు పంపామన్నారు. త్వరలోనే మున్సిపాలిటీ తరపున రెండు మూడు ట్రాక్టర్లు ఏర్పాటు చేసి అవసరమైన కాలనీలలో నీటిని అందిస్తామన్నారు. ఇంకా అవసరమైతే ప్రైవేట్ ట్యాంకుల ద్వారా నీటిని అందిస్తామన్నారు. కొత్త నీటి కొళాయి కనెక్షన్లను మూడు నెలల వరకు ఇవ్వమన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోయాయని.. ప్రజలు కుళాయిల నీటిని వృధా చేయరాదని పొదుపుగా వాడాలని సూచించారు. మినరల్ వాటర్ ప్లాంట్ వారు వృధా నీటిని కాలువలోకి వదులుతున్నారన్నారు. వారు గుంతలు తవ్వి నీటిని గుంతల్లోకి వదులుతే భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు.హెూటల్స్, లాడ్జిల వారు తమకు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ సురేంద్ర ఉన్నారు.

కృష్ణయ్య యాదవ్ మృతికి భూమా సంతాపం

విశాలాంధ్ర-చాగలమర్రి: మండల కేంద్రమైన చాగలమర్రికి చెందిన బీసీ సంఘం గౌరవ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య యాదవ్ (75) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ తెలుగు యువత నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి సోమవారం గ్రామానికి చేరుకొని ఆయన మృత దేహం పై పూలమాల వేసి నివాళులర్పించి, సంతాపం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో రాష్ట్ర టీడీపీ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్ భాష,టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నర్సింహులు, టీడీపీ నాయకులు రామసుబ్బయ్య యాదవ్,కొలిమి హుసేన్‌వలి,షరీఫ్,సల్లా నాగరాజు, అబ్దుల్లా,భాస్కర్‌రెడ్డి,జెట్టి నాగరాజు, అజీం,కరిముల్లా,గఫార్,బషీర్,బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

వెలగమాను జలాశయ కాలువ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే..!

రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి

విశాలాంధ్ర -గడివేముల: మూడు సార్వత్రిక ఎన్నికలు అయిపోయి, నాలుగో సార్వత్రిక ఎన్నికలు వస్తున్నా వెలగమాను జలాశయ కాలువ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వున్నదని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.మండల పరిధిలోని పెసరవాయి, కరిమద్దెల,గడివేముల రైతులతో కలిసి వెలగమాను జలాశయ దగ్గర రాయలసీమ సాగునీటి సాధన సమితి, ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక నాయకులతో కలిసి వెలగమాను జలాశయం, అలగనూరు రిజర్వాయర్‌లను క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈసందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ సుమారు 15 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించే ఈ పథకంపై అన్ని రాజకీయ పార్టీలు కార్యాచరణ చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.2005 లోనే అలగనూరు రిజర్వాయర్ నుండి వెలగమాను డ్యాం వరకు కాలువ నిర్మాణం కొరకు సర్వే పూర్తి అయి 18 సంవత్సరాలు అయినప్పటికీ కూడా కాలువ నిర్మాణంపై పాలకులు మనసు పెట్టలేదని ఆయన విమర్శించారు.సకాలంలో నీరందక రైతులు మానసిక వేదనకు, ఆందోళనలకు గురవుతున్నారనీ, ఈకాలువ నిర్మాణం వలన దాదాపు 12 గ్రామాల పరిధిలోని 15 వేల ఎకరాలకు సాగునీరు లభించి ఈ ప్రాంత ప్రజలు సుభిక్షంగా వుంటారని ఆయన తెలిపారు. అలగనూరు నుండి వెలగమాను డ్యాం వరకు కాలువ నిర్మాణం జరగడం వలన నంద్యాల ప్రాంతంలోని కేసీ కెనాల్ ఆయకట్టుకు నీరు సక్రమంగా అందడంతో పాటు, ఆళ్ళగడ్డ, కడప ప్రాంతానికి నీటి పంపిణీ చేసే ప్రధాన కాలువపైన ఒత్తిడి తగ్గుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంపై అధికారులు-రాజకీయ పార్టీల నాయకులకు లేఖను రాస్తామని ఆయన తెలిపారు.అలాగే 2017 నుండి ఇప్పటిదాకా కట్ట తెగి నిరుపయోగంగా వున్న అలగనూరు రిజర్వాయర్ మరమ్మత్తులను తక్షణమే చేపట్టి వచ్చే ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందించాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పెసరవాయి సునీల్ రెడ్డి, దామోదర రెడ్డి, కరిమద్దెల ఈశ్వర్ రెడ్డి, శివారెడ్డి, గడివేముల సంజీవరెడ్డి, సంతజూటూరు లాయర్ క్రిష్టారెడ్డి, కల్లూరు, చంద్రశేఖర్ రెడ్డి, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక నాయకులు రామకృష్ణారెడ్డి, డేవిడ్, శేషన్న లతో పాటు గడివేముల మండల రైతులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-రుద్రవరం: మండలంలోని బీరవోలులో రూ.50 లక్షల నిధులతో శ్రీవేణుగోపాల స్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర నీటి పారుదల శాఖ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి చేతులమీదుగా నూతన ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంగ ఎలీషా, వైసిపి నాయకులు శేషన్న, అంగరాజ్ కుమార్ పలువురు దేవాదాయ శాఖ అధికారులు, వైసీపీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా చౌడేశ్వరి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-అవుకు: మెట్టుపల్లిలో మూడు రోజులుగా జరుగుతున్న శ్రీచౌడేశ్వరిదేవి విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవంలో భాగంగా సోమవారం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పురోహితుడు సంపత్ ఆధ్వర్యంలో జరుగుతున్న విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవ కార్యక్రమాలు సోమవారంతో ముగిశాయి. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎంపీపీ చల్లా రాజశేఖర్‌రెడ్డి, పీఏసీ ఎస్ చైర్మన్ చల్లావిజయభాస్కర్‌రెడ్డి, అవుకు ఉపసర్పంచ్ రఘునాథరెడ్డి, వైసీపీ నాయకులు విగ్నేశ్వర్‌రెడ్డి, దుగ్గిరెడ్డి రవీంద్ర నాథ్‌రెడ్డి, కాటసాని తిరుపాల్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే మెట్టుపల్లి ఉపసర్పంచ్ మేకల వెంకటేశ్వర్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

వైసీపీ ఆరాచక అక్రమాలే టీడీపీకి బలం

విశాలాంధ్ర-చాగలమర్రి : గడిచిన ఐదేళ్లలో వైసీపీ నాయకులు చేసే అరాచక, అక్రమాలే నేడు తెలుగు దేశం పార్టీకి బలంగా మారాయని మాజీమంత్రి భూమా అఖిలప్రియ తెలియజేశారు. మండల కేంద్రమైనచాగలమర్రిలోని రికేష్ట్‌స్టేజి సమీపంలోని వైసీపీ నాయకులు బారీక్ చామల్, మహబూబ్‌పీరా, ఫరూక్, దూదేకుల షరీఫ్, సద్దాం హుసేన్, షేక్ నబీరసూల్, రహీం, ముల్లా మహబూబా బాషాలతో పాటు మరో 50 కుటుంబాలుసోమవారం మాజీమంత్రి సమక్షంలో టీడీపీలో చేరాయి.ఈసందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ముఖ్యంగా చాగలమర్రిలో వైసీపీ పెద్దలు పెత్తనాన్ని ఒక్కరి చేతిలో పెట్టారన్నారు. చాగలమర్రిలో ఏపనైనా జరగాలన్నా ఆ ఒక్క వ్యక్తి చెబితేనే జరిగేలా ఎమ్మెల్యే హుకూం జారీచేశారని, మిగిలిన వారు కార్యకర్తలు కాదా అని ప్రశ్నించారు. ఆఒక్క వ్యక్తి మీపేరు చెప్పుకుని ఎన్ని దౌర్జన్యాలు, ఎన్ని అక్రమాలు చేశారన్నది అర్థం అవుతుందని ఆరోపించారు. మామీద నమ్మకంతో, టీడీపీపై నమ్మకంతో వచ్చిన ప్రతిఒక్కరికీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అరాచక పాలనకు అంతం పలికే రోజులు దగ్గరపడ్డాయని తెలియజేశారు.కార్యక్రమంలో టీడీపీ ఆళ్లగడ్డ యువ నాయకులు బార్గవ రామ నాయుడు, టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్‌భాష, మండల కన్వీనర్ నరసింహారెడ్డి, సల్లా నాగరాజు టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి నరసింహులు,కొలిమి హుసేన్‌వలి, షరీఫ్, హనీఫ్, బ్రహ్మం, శేఖర్‌రెడ్డి, జెట్టి నాగరాజు, సంజీవరెడ్డి, గఫార్, సుధాకర్, అజీం, కరిముల్లా, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వైయస్సార్ సున్నా వడ్డీ జమ



విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : మండలంలోని ఆత్మకూరు అర్బన్ రైతు భరోసా కేంద్రం చైర్మన్ బైరాపురం మహబూబ్‌బాషా మాట్లాడుతూ రైతులు సకాలంలో తీసుకున్న పంట రుణాలను వడ్డీ చెల్లించిన రైతులకు వైయస్సార్ సున్నా వడ్డీ పథకం కింద 121 రైతులు వారి ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. వివరాలు ప్రతి రైతు భరోసా కేంద్రం నందు ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జి.లతమ్మ, విస్తరణ అధికారులు ఎస్.రవిగౌడ్, శివశంకర్‌నాయక్, సావిత్రి బాయి పాల్గొన్నారు.

కోట కందుకూరులో పూజలు నిర్వహించిన ఇరిగెల

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ మండలంలోని పెద్ద కందుకూరు గ్రామం నందు శ్రీ వీరభద్ర స్వామి ఆలయ ప్రతిష్ఠ సందర్భంగా ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి , ఇరిగెల సుధాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు కోట కందుకూరు గ్రామానికి చేరుకోగానే జనసేన నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయం వద్ద వారికి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఆళ్ల నడిపి వెంకటసుబ్బయ్య, శంకర్, దస్తగిరి, హుస్సేనయ్య తోపాటు మిద్దె రాం పుల్లయ్య పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా స్పందనకు 176 ఫిర్యాదులు - జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర -నంద్యాల రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నకు చెబుదాంబిస్పందన కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఏర్పాటు చేశారని అలాగే నంద్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలతో 176 మంది నుంచి ఫిర్యాదులు వచ్చాయని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వైయస్సార్ సెంటినరీ హాల్ నందు స్పందన కార్యక్రమం ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నలుమూలాల నుండి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. స్పందన సమస్యల వేగవంత పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.ప్రజాఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తో పాటు డిఆర్వో ఎ.పద్మజ జిల్లా అధికారులు జిల్లాలోని ఆయా గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల విజ్ఞప్తులు స్వీకరించారు.ముఖ్యంగా ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీదారునికి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.పరిష్కరించలేని సమస్యలకు సరైన రీతిలో ఎండార్స్మెంట్ ఇచ్చి అర్థమయ్యేలా అర్జీదారునికి వివరించాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు ప్రధానంగా ఆత్మకూరు మండలానికి చెందిన ఫిరోజ్ బాషా తనకు సర్వే నంబర్ 35లో 5.08 ఎకరాల పొలం ఉందని ఇందుకు సంబంధించి డీ -నమూనా పట్టా పొందానని.. ఆన్లైన్‌లో ఈ- పాస్ పుస్తకం రాలేదని ఇప్పించగలరని కోరుతూ జాయింట్ కలెక్టర్‌కు దరఖాస్తు అందించారు. గడివేముల మండలం కొర్రపోలురుకు చెందిన శ్రీనివాసులు తాను 2023లో హౌసింగ్ బిల్ మంజూరైనట్లు ఆన్లైన్లో చూపిస్తున్నది. కానీ నాకు అకౌంట్‌లో జమ కాలేదని తన సమస్యను పరిష్కరించాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.మిడ్తూరు మండల పరిధిలోని సుంకేసుల కు చెందిన గోపాలం సంజమ్మ తాను సర్వే నంబర్ 132/2 లో 5 ఎకరాల భూమిని మ్యుటేషన్ చేయించుకొనేందుకు వెళ్తే ఎర్రర్ వస్తుందని. ఎనేబుల్ చేసి నా సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. అలాగే స్పందన కార్యక్రమంలో సుమారు 176 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జాయింట్ కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

మంచితనానికి మారుపేరు ఎస్సై ఎన్వి రమణ

విశాలాంధ్ర-నందికొట్కూరు : మంచితనానికి మారుపేరు ఎస్సై ఎన్వి రమణ అని సీపీఐ నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురామమూర్తి, రమేష్‌బాబులు పేర్కొన్నారు. సోమ వారం పట్టణంలోని జైకిసాన్ పార్క్ నందు స్వర్గీయ ఎస్సై రమణ సంతాపసభను పట్టణంలోని ప్రజాసంఘాలు, వామపక్ష పార్టీలు, కులసంఘాలు, పాత్రికేయులు, దివ్యాంగుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా సీపీఐ నాయకులు రఘురామమూర్తి, రమేష్‌బాబులు మాట్లాడుతూ నందికొట్కూరులో మూడేళ్ల పాటు ఎన్వి రమణ ఎస్ఐగా నందికొట్కూరుప్రజల మన్నలు పొంది రాచర్లకు బదిలీపై వెళ్లారు. గత వారం కూతురు వివాహ కార్యక్రమం అనంతరం హైదరాబాదు నుండి తిరిగి వస్తుండగా కారు ప్రమాదంలో మృతి చెందిన ఎస్సై వారి కుటుంబ సభ్యులకు తెలియజేస్తూ దేవుడు ఆయనకు ఆత్మశాంతి కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ ప్రముఖులు, ప్రజాసంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకురాలు, పాత్రికేయులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించాలి

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని పెద్దకొట్టాలలోని జోసెఫ్ స్కూల్ లోని 20,21,22,23,24 నంబర్ పోలింగ్‌కేంద్రాలు, బిల్లలాపురం ఎంపీపీ పాఠశాల 16,17 పోలింగ్ కేంద్రాలు, నంద్యాల సమీపంలోని పీవీ నగర్ కాలనీలోని 45 పోలింగ్ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల సమస్య తలెత్తకుండా ఉండేందుకు తగినచర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ ఎప్పుడు అమలులోకి వచ్చినప్పటి నుండి ఆయా శాఖలకు సంబంధించిన అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. ఈయన వెంట మండల విద్యాధికారి బ్రహ్మ నాయక్ ఆయా గ్రామాల సంబంధిత అధికారులు ఉన్నారు.

మద్యనిషేధం హామీపై విఫలమైన సీఎం జగన్‌రెడ్డి

విశాలాంధ్ర-బనగానపల్లె : మద్యనిషేధం హామీపై సీఎం జగన్‌రెడ్డి ఘోరంగా విఫలం చెందారనీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం స్థానిక కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్‌రెడ్డి మద్యనిషేధం చేస్తానని నమ్మించి, గెలుపొందాక మద్యం రేట్లను 3 రెట్లు పెంచి రూ.2 లక్షల కోట్ల నాసిరకం మద్యం అమ్మి, వాటిద్వారా అక్రమంగా సమాకూరిన లక్ష కోట్ల ఆదాయాన్ని తాడేపల్లి ప్యాలస్‌కు తరలించారనీ విమర్శించారు. నాశిరకం మద్యం తాగి దాదాపు 35 లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని అనారోగ్యాలతో ఆసుపత్రులు పాలు అయ్యారని అందులో 30 వేల మంది ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని నాశిరకం మద్యం,గంజాయి, డ్రగ్స్ భారిన పడి యువత నిర్వీర్యం అయిపోతున్నారని ఆరోపించారు.మద్యం షాపుల్లో నగదు లావాదేవీలు మాత్రమే చేస్తున్నారని, డిజిటల్ పెమెంట్స్ ఎందుకు చేయడం లేదని సూటిగా ప్రశ్నించారు. ఇది కేవలం జగన్ రెడ్డి అవినీతి కోసమే నగదు పేమెంట్స్ చేస్తున్నారని ఆరోపించారు.

వీధి నాటకం ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-నందికొట్కూరు: రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదే శాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, నంద్యాల వారు నారాయణ కళాజాత బృందాలతో వీధి నాటకం ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం సోమవారం స్థానిక మార్కెట్ యార్డులో వీధి నాటకం ద్వారా హెచ్.ఐ.వి./ ఎయి డ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజంలో కలిసి జీవించాలని, హెచ్.ఐ.వి/ఎయిడ్స్-క్షయవ్యాధి సంబం దం గూర్చి, సుఖవ్యాధులు-చికిత్స గూర్చి, కండోమ్ యొక్క ఉప యోగం, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017 గూర్చి ప్రజలలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ జగదీష్ మరియు హెచ్. ఐ.వి/ఎయిడ్స్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు మేనేజర్ సయ్యద్ యాసీన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 27,ఫిబ్రవరి 2024

హిందూ స్మశాన వాటిక భూమి కబ్జా

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : హిందూ స్మశాన వాటిక భూమిని కబ్జా కొంత మంది కబ్జా రాయళ్ళ కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేసిన సంఘటన చోటు చేసుకుంది. సోమవారం హిందూ బిసి స్మశాన వాటిక పరిరక్షణ కమిటీ నాయకులు అడ్డుకొని మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. కమిషనర్ ఆదేశాలతో సర్వేయర్ ద్వారా స్మశాన వాటిక భూమిని సర్వే చేయించి, సరిహద్దు పాయింట్లలో హద్దురాళ్ళను పాతించి, ఆ రాళ్లకు పెయింట్ వేయించామని హిందూ బిసి స్మశాన వాటిక పరిరక్షణ కమిటీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూకబ్జా దారులు మహా భక్తుల ముసుగు తొడిగి సాక్షాత్తు ఆ మహాశివుడు కొలవై ఉండే ఆ స్మశాన వాటికలో గుడి, గోశాలను కట్టిస్తామని, పట్టణంలోకి ప్రవేశించే రోడ్డు మార్గంలో దారికి ఇరువైపులా స్మశానవాటిక ఉంటే పట్టణానికి అరిష్టం అనే కుటిల ప్రయత్నంతో వారు మా బీసీ సంఘం నాయకుల వద్దకు వచ్చి గుడి-గోశాల ప్రతిపాదన చేయగా,ఆదిలోనే దానికి మేము అడ్డు చెప్పడం జరిగిందని తెలిపారు. 22 బిసి కుల సంఘాల ప్రతినిధులతో కూడిన హిందూ బీసీ స్మశాన వాటిక పరిరక్షణ కమిటీ నాయకులు పట్టణ పోలీసు అధికారిని కలిసి హిందూ బీసీ స్మశాన వాటికకు సంబంధించిన ధ్రువపత్రాలను అందజేసి, ఆ స్మశాన వాటికకు సంబంధించిన నిజ,నిజాలను వారికి తెలియజేసి, కబ్జా రాయళ్ళ కుటిల భాగోతాన్ని కూడా వారికి పూర్తిగా తెలియజేయడం జరిగిందన్నారు.

పేద ప్రజలకు అండ దండ ఎర్రజెండా

ఎవరి కోసమో సీపీఐ పనిచేయాల్సిన అవసరం లేదు.... బి.గిడ్డయ్య
తప్పుడు వార్తలు రాసిన వారు చర్చకు సిద్ధమా...?

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పేద బడుగుబలహీన వర్గాలకు సీపీఐ ఎప్పుడు అండగా నిలుస్తుందని ఎవరికోసమో సీపీఐ పనిచేయాల్సిన అవసరం లేదని, అధికారంలో ఎవరు ఉన్నా పేదల కోసం పోరాటం చేయడా నికి సీపీఐ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అన్నారు. సోమ వారం సీఆర్ భవన్‌లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.జగ న్నాథం,పంపన్నగౌడ్,నగర కార్యదర్శి పీ.రామ కృష్ణారెడ్డి,నగర కార్యవర్గ సభ్యులు సోమన్నలతో కలసి పాత్రికే యుల సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయు లతో మాట్లాడుతూ సీపీఐ ఆధ్వర్యంలో పేద ప్రజలు నివాసస్థలాలు ఆక్రమించుకున్న దానిపై సాక్షి పత్రి కలో టీజీ గూడు పుఠాని అని ఒక కథనం వ్రాయడం దారుణ మన్నారు. నగరంలో నివాసస్థలం లేని నిరుపేదలు సీపీఐ కార్యాలయం వద్దకు వచ్చి తమకు సొంత ఇంటి స్థలం లేదని తాము అద్దెగృహాల్లో నివసిస్తున్నామని అద్దెచెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని తెలియచేయడం జరిగింది. వైసీపీ ప్రభుత్వం వేలాది మందికి ఇంటిస్థలాలు ఇచ్చి ఉంటే ఇంత మంది ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా సాగుభూ ములులేని పేదల కోసం భూపోరాటాలు చేసి వారికి భూము లు ఇప్పించిన ఘనత సీపీఐది అన్నారు. ఇటువంటి తప్పుడు రాతలు రాయడం సమంజసం కాదన్నారు. మీకు రాజకీయం గా కక్ష్యలు ఉంటే మీరు మీరు చూసుకోవాలి కానీ ఇలా పేదల కోసం ని ం కష్టపడే వామపక్షపార్టీలను లాగడం మంచిది కాదని,దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కర్నూ లు నగరంలో ప్రభు త్వం నిర్మించిన ఇందిరమ్మ గృహాలు ఉన్నాయి వాటిని మౌళిక సదుపాయాలు కల్పించి లబ్దిదారు లకు అందచేయాలన్నారు. సాక్షి పత్రిక తక్షణమే వార్తను ఉపసహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.జగన్నాధం మాట్లాడుతూ ప్రభుత్వం వేలాది మందికి ఇంట స్థలాలు ఇచ్చామని చెపుతుందని నివాస యోగ్యం కాని స్థలాలు ఇచ్చారని నివాసయోగ్యమైన స్థలాలు ఇచ్చి ఉంటే ఇంత మంది పేదవారు ఎందుకు వస్తారని ప్రశ్నించారు. సీపీఐ ఎప్పుడు పేదలు,రైతు పక్షం ఉంటుందని ఇటువంటి రాతలు రాయడం మంచిది కాదన్నారు. సీపీఐ నగర కార్యదర్శి పీ.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కర్నూలు నగరలో సీపీఐ సుమారు 20కాలనీల ప్రజలకు ఇంటిస్థలాల కోసం పోరాటం చేసి ఇప్పించిన చరిత్ర ఉందన్నారు. కమ్యూనిస్టులపై ఉన్న కసిని ఇలా వెళ్ళగక్కడం మంచిది కాదన్నారు. ఎవరికోసమో పనిచేసే పార్టీ సీపీఐ కాదన్నారు. తప్పుడు ఆరోపణలతో వార్తలు రాయడం మంచిది కాదన్నారు. తప్పుడు వార్తలు రాసిన వారు చర్చలు సిద్ధమా అని ప్రశ్నించారు.

కోడుమూరు ఇన్‌చార్జి ప్రభాకర్ ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కోడుమూరు ఇన్‌చార్జిగా వ్యవహ రిస్తున్న

గూడూరు ప్రభాకర్ ఆత్మహత్యా యత్నం చేసిన సంఘ టన సోమవారం ఆలస్యంగా వెలు గులోకి వచ్చింది. కోడు మూరు నియోజకవర్గంలో గత 5 సంవత్సరాల నుండి ఇన్‌చా ర్జిగా ప్రభాకర్ వ్యవహరిస్తు న్నారు. టీడీపీ అధినేత శనివా రం ప్రకటించిన టీడీపీ అభ్య ర్థుల ప్రకటనలో కోడు మూరు నుండి బొగ్గుల దస్తగిరిని అభ్యర్థిగా ప్రకటిస్తూ అధినేత విడుదల చేశారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జిగా వ్యవహరించిన ప్రభాకర్ మనస్తాపం చెందారు.ప్రభాకర్ తన గృహంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్న ం చేశాడు. కుటుంబ సభ్యులు అతనిని హుటాహుటిన తన మహబూబ్ నగర్‌లని ఆయన బంధువుల వైద్యశాలకు తరలించారు. ప్రభాకర్ ఆత్మహత్యాయత్నంను గోప్యంగా ఉంచడం వలన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రభాకర్ భార్య మీడియాతో మాట్లాడుతూ తన భర్త పార్టీకోసం ఎంతో కృషిచేశాడన్నారు. పార్టీ పునరాలోచించుకోవాలన్నారు. పార్టీకోసం ఎటువంటి కృషిచేయని వ్యక్తిని అభ్యర్థిగా ప్రకటించడం దారుణమన్నారు.

మా స్థలం కబ్జా చేశారు... న్యాయం చేయండి

విశాలాంధ్ర - పత్తికొండ : మా స్థలం కబ్జా చేశారు.. న్యాయం చేయాలంటూ మండలంలోని హొసూరు గ్రామానికి చెందిన దివ్యాంగురాలు రంగమ్మ సోమ వారం ఆర్డిఓ రామలక్ష్మికి వినతి పత్రం సమర్పించారు. ఆమె మాట్లాడుతూ హొసూరు గ్రామంలో సర్వేనెంబర్ 625 లో ఇంటి నెంబర్ 1-1 కు సంబంధించిన సెంటు స్థలమును కబ్జా చేశారన్నారు. తన తండ్రి చిన్న రామన్న కు సంబంధించిన సెంట్ స్థలం ఇవ్వాలని అన్నదమ్ములతో పోరాటం చేస్తున్నానని, నాకు సంబ ంధించిన స్థలాన్ని మునెప్ప కబ్జా చేసి ఇల్లు నిర్మిస్తున్నారని,పంచాయతీ కార్యదర్శి మునిస్వామికి వినతి పత్రం ఇచ్చిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగురాలు అని చూడకుండా నాపై దౌర్జన్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకుని, నా స్థలాన్నినాకు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.

మంచినీటి బోరును మరమ్మతు చేయండి

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని వందవాగాలిలో గాదలింగప్ప తాత గుడి వద్ద మంచినీటి బోరు చెడిపోయి ఏళ్లు గడుస్తున్న అధికారులు బోరును మరమ్మతు చెయ్యలేదని ప్రజలు ఆరోపించారు. గాదిలింగప్ప తాత దర్శనం కోసం వచ్చే భక్తులు ప్రజలు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బంది పడుతున్నారని యువకులు వాపోయారు. మంచినీటి బోరు మరమ్మతు చేస్తే చుట్టుపక్కల పొలాలకు వచ్చే కూలీలకు పశువులకు మంచినీటి లభిస్తుందన్నారు. అలాగే బస్టాప్ వద్ద మంచి నీటి బోరు చెడిపోయిన ఎవ్వరూ పట్టించుకోలేదని ప్రజలు ఆరోపించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున గ్రామానికి వెళ్లే ప్రయాణికులకు మంచినీరు కరువయ్యాయని ప్రజలు వాపోతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని వెంటనే మంచి నీటి బోరు మరమ్మతు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

స్పందన అర్జీలకు తక్షణ పరిష్కారం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్పందన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఏ.భార్గవ తేజ అధికారుల ఆదేశించారు . సోమవారం కర్నూలు ఎగరపాలక సంస్థ పాత కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొన్నారు . వెంకటాద్రి నగర్ లో డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని హేమలత, బంగారు పేటలో తాగినీటి సమస్యను పరిష్కరించాలని హుస్సేన్ పీరా, సోమిశెట్టి నగర్ లో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అశోక్ కుమార్, డ్రెయిన్ ఏర్పాటు చేయాలని లక్ష్మీ నగర్ కు చెందిన వెంకటరమణ, తాగునీటి సౌకర్యంతో పాటు డ్రెయిన్స్ నిర్మించాలని తుంగభద్ర కాలనీకి చెందిన రవికాంత్, టిడ్కో గృహాలు కేటాయించాలని మహేశ్వరి, హుస్సేన్ బి, మునీర్ లు కమిషనర్ కు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎస్.ఈ. వేణుగోపాల్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ మంజులమ్మ, దామోదర్, ఎం.హెచ్.వో. విశ్వేశ్వర రెడ్డి, సెక్రటరీ,సానిటరీ సూపర్వైజర్ నాగరాజు, ఆర్.ఐ. ఖలీల్, మేనేజర్ చిన్న రాముడు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఆదోని క్రీడాకారుడు ఎంపిక

అరుణ్ కుమార్

విశాలాంధ్ర - ఆదోని : రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఆదోని పట్టణం అరుంధతి నగర్ కు చెందిన అరుణ్ కుమార్ ఎంపికయ్యాడని కబడ్డీ అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రెటరీ అమర్ ప్రకాష్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన కర్నూల్ అవుట్ డోర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి పురుషుల కబడ్డీ ఎంపికకు 50 మంది క్రీడాకారుల హాజరయ్యారని, కర్నూలు జిల్లా టీం తరఫున 12 మంది క్రీడాకారులు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇందులో ఆదోని నుండి అరుణ్ కుమార్ హర్షించదగ్గ విషయం అన్నారు. మార్చి 8 నుండి 10వ తేదీ వరకు నెల్లూరు జిల్లా కొవ్వూరులో 70 వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు జరగనున్నాయని తెలిపారు. ఆదోని క్రీడాకారుడు అరుణ్ కుమార్ ను ఎంపిక చేసినందుకు ఆదోని ఫిలిప్స్ కమిటీ అసోసియేషన్ తరపున అసోసియేషన్ జిల్లా సెక్రటరీ సుధాకర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా కబడ్డీ టీం లో ఎన్నికైన క్రీడాకారుడు అరుణ్ కుమార్ తండ్రి దుబ్బ ఈరన్న మాజీ కబడ్డీ ఆటగాడు కావడంతో సహచరులు మాజీ ఆటగాళ్లు అమర్ ప్రకాష్, మారి, రామంజి జయరాం, దుబ్బ గోపి, నాగరాజు, రవి ,గోవిందు, రాజు అభినందనలు తెలిపారు.

రైతులలకు గిట్టుబాటు ధరపై చట్టం రూపొందించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రైతులను ఆదుకోవడంలో కేంద్రప్రభుత్వం విఫలం చెందిందని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పన కోసం పార్లమెంట్‌లో చట్టం తేవాలని రైతు, కార్మికసంఘాల నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం కలెక్టరేట్ ఎదుట రైతుసంఘాలు, ఏఐటీయూసీ. సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ రాలీని, రైతుసంఘాల నాయకులు కె జగన్నాధం, ప్రభాకర్‌రెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబ్ల్యూటీఓ సమావేశాన్ని భారత ప్రభుత్వం బాయికాట్ చేయాలన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర పై పార్లమెంట్‌లో చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. హర్యాన, పంజాబు, ఉత్తర ప్రదేశ్‌కు చెందిన రైతులు డిల్లీ నగర శివారులో ఆందోళన చేస్తుంటే ఉద్యమాన్ని అణిచివేయాలని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తూ వారిపై దమనకాండ చేస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా రైతులు, కార్మికసంఘాల నాయకులు బైక్ ర్యాలీలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగి వచ్చి రైతులకు గిట్టుబాటు ధర పై పార్లమెంట్‌లో చట్టబద్దత కల్పించాలని కోరారు. ప్రభుత్వం ఆదాని, అంబానీలపై ఉన్న ప్రేమ రైతులపై లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగి రాకపోతే రాబోయో ఎన్నికలలో రైతులు బీజేపీ ప్రభుత్వంకు తగిన బుద్ది చెపుతారన్నారు. అనంతరం కలెక్టరేట్ నుండి చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప, ఏపీ రైతుసంఘం జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్, సీపీఐ నగర కార్యదర్శి పీ రామకృష్ణారెడ్డి, ఏఐటీయూసీ నగర కార్యదర్శి చంద్రశేకర్, రేణుక, ఏపీ రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు, సీఐటీయూ నాయకులు అంజిబాబు, రాధాకృష్ణ , ఎస్‌యూసీఐ నాయకులు నాగన్న తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ బైక్ ర్యాలీ ...

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఢిల్లీ రైతాంగ పోరాటంపై మోడి ప్రభుత్వం అనుసరిస్తు న్న రైతు వ్యతిరేక విధానాలపై,5 మంది రైతులను పొట్టన పెట్టుకున్న మోడీ గద్దెదింపాలని ఎమ్మినూరు పట్టణంలో కార్మిక రైతు సంఘాలు ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు తిమ్మా గురుడు, వీరేష్, రైతు సంఘం నాయకులు మాలిక్,శాంతప్ప, సిఐటియు నాయకులు రామాంజనేయులు, గోవిందు, ఐఎఫ్టియు నాయకులు,ప్రసాదు ఏసోబుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్మిక రైతు సంఘాల నాయకులు రంగన్న,భాస్కర్ యాదవ్, చిన్నన్న, రాముడు,సురేష్, ఆంటోనీ, దాదావలి సమీముల్లా వీరేష్,నర్సింలు,సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

కనీస మద్దతు ధరకు చట్టం తీసుకురావాలి...

విశాలాంధ్ర - పత్తికొండ : రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించేందుకు చట్టం తీసుకురావాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్య దర్శి ఎన్.కృష్ణయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నబి రసూల్‌లు డిమాండ్ చేశారు. ఢిల్లీ, హర్యానా సరిహద్దు ప్రాంతాల్లో రైతులు చేస్తున్న ఉద్యమానికి సంఘీభావంగా సోమవారం పత్తికొండలో రైతు సంఘాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి నాలుగు స్తంభాల మండపం వరకు స్కూటర్ ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో రైతు సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు ఉమాపతి,దస్తగిరి,నెట్టికంటయ్య,వెంకటేశ్వర రెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి, కారుమంచి, సిపిఐ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలి...

విశాలాంధ్ర - హొళగుంద : జిల్లాలో కరువుతో అల్లాడుతున్న రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ, సిపిఎం కాంగ్రెస్ ఏఐటీయూసీ సిఐటియు ఏపీ రైతు సంఘం,ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరుగుతున్నటువంటి రైతులపై కాల్పులు విరమింపచేయాలని రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వాల్మీకి సర్కిల్ నుండి బస్టాండ్ వరకూ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి తిమ్మయ్య ,సీపీఐ మండల కార్యదర్శి మారెప్ప, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హామన్ , సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతాంగ ఉద్యమ సందర్భంగా రైతుల పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టబద్ధత కల్పించాలని కోరారు.

రైతులు తలుచుకుంటే బీజేపీ పతనమే.. .

విశాలాంధ్ర-ఆలూరు : ఢిల్లీలో జరుగుతున్నటువంటి రైతులపై కాల్పులు విరమింపచేయాలని రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దేశవ్యాప్తంగా చేపట్టినటువంటి బైకు ట్రాక్టర్ ఆటో ర్యాలీలో భాగంగా ఆలూరు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సర్కిల్ నందు ధర్నా చేపట్టడం జరిగింది .ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పి

రామాంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతాంగ ఉద్యమ సందర్భంగా రైతుల పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టబద్ధత కల్పిస్తామని స్వామినాథన్ సిఫారసులు అమలు చేస్తాం అని హామీ ఇచ్చి సంవత్సరం గడిచిన హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్, సీపీఐ, సిపిఎం ఉల్లిగప్ప నాగరాజు ,దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ రైతులకు మద్దతుగా బైక్ ర్యాలీ...

విశాలాంధ్ర - ఆస్పరి : ఢిల్లీలో రైతులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఆస్పరిలో వామపక్షాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాలకృష్ణ లు మాట్లాడుతూ ఢిల్లీలోని రైతుల చేపట్టిన ఉద్యమానికి మద్దతుగా ఈ బైక్ ర్యాలీ చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రైతు సంఘాల సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, ఉరుకుందప్ప, మండల కార్యదర్శి రంగన్న, సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు, నాయకులు రజాబ్, దస్తగిరి, శ్రీను, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు లక్ష్మన్న, రంగప్ప, వీరేష్, బాబు, కార్మిక సంఘాల నాయకులు వీరన్న, భాష తదితరులు పాల్గొన్నారు.

రైల్వే లైన్ కింద రైతుల పొలాలకు పోవడానికి వంతెన నిర్మించండి

విశాలాంధ్ర - తుగ్గలి : మండల పరిధిలోని రామలింగాయపల్లి గ్రామస్తులు తమ పొలాలకు పోవడానికి చాలా ఇబ్బందిగా ఉందని పత్తికొండ ఆర్.డి.ఓ రామలక్ష్మి కి ఆ గ్రామ రైతులు తమకు న్యాయం చేయాలని వినతి పత్రం సమర్పించారు. అనంతరం రైతులు విలేకరులతో మాట్లాడుతూ రామలింగాయపల్లి రైల్వే లైన్ కు పడమ వైపున దాదాపు ఒక వెయ్యి ఎకరాల పొలం ఉన్నదని అయితే రైల్వే లైన్ నిర్మాణంలో రైతులు పొలంలోకి పోవడానికి సరైన మార్గం ఏర్పాటు చేయకుండా సంబంధిత రైల్వే అధికారులు, రెవిన్యూ అధికారులు రైల్వే నిర్మాణ పనులు చేపట్టారని కేవలం వర్షాకాలంలో నీరు ప్రవహించేవిదంగా బ్రిడ్జిని నిర్మించారని రైతులు పండించిన పంటను తమ గూటికి టోలుకొనే విదంగా నిర్మించలేదని వాటితో నాటినుండి నేటివరకు రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్.ఓ.బి ని నిర్మించాలని అందుకు ఆర్.డి.ఓ రైతులకు తగు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం నభిరసూల్, నేరుడుజర్ల చంద్ర శేఖర్ నేమకల్ నబిసాహెబ్, ఏఐ వై ఎఫ్ తాలూకా కార్యదర్శి వై అన్వేష్ ,అల్తాఫ్ ఎస్ మహమ్మద్ పాల్గొన్నారు.

టెంపో బోల్తా - ముగ్గురు రైతులు దుర్మరణం
మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : బ్యాడిగ మిరప లోడ్ తో వెళుతున్న టెంపో కర్నాటకలోని దావణగేరి సమీపంలో ఆదివారం అర్ధరాత్రి బోల్తా పడిన సంఘటనలో మండలంలోని నాగలాపురంకు చెందిన ముగ్గురు రైతులు దుర్మరణం చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయప డ్డారు. మండల పరిధిలోని నాగలాపురం,సింగరాయ ణహళ్లి గ్రామాలకు చెందిన మస్తాన్,పెద్ద యంకన్న, ఆటో ఈరన్నతోపాటు మరో ఇద్దరు రైతులు తమ మిరపను టెంపోలో లోడ్ చేసుకొని కర్ణాటకలో విక్రయిం చేందుకు ఆదివారం ఉదయం వెళ్లారు. అయితే ఆదివారం అర్ధరాత్రి టెంపో దావణగేరి సమీపంలో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నాగలాపురంకు చెందిన మస్తాన్, పెద్ద యంకన్న, సింగరాయణహళ్లికి చెందిన ఆటో ఈరన్న అక్కడికక్కడే దుర్మరణం చెందారు.మరో ఇద్దరు రైతులు తీవ్రంగా గాయపడి మృత్యువుతో పోరాడుతున్నారు. వ్యవ సాయ సాగులో అరకొరగా పండిన పంటను విక్రయించేందుకు వెళ్లిన రైతులు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో నాగలాపురం,సింగరాయణహళ్లి గ్రామాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రైతుల కుటుంబాలు, బంధువుల రోదనలు మిన్నంటాయి.రైతుల భార్యాపిల్లల రోదనలు చూపరులను కంటతడి పెట్టించాయి.తీవ్రంగా గాయపడిన రైతులను చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్పించారు.

పోలిసు స్పందనకి 67 ఫిర్యాదులు

విశాలాంధ్ర - కర్నూల్ జిల్లా పరిషత్ : స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ, కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్పందన కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 67 ఫిర్యాదులు వచ్చాయన్నారు.స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ హామీ ఇచ్చారు. ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు , లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐ లు పాల్గొన్నారు.

ఏపీ అంగన్వాడి వర్కర్స్,హెల్పర్స్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - వెల్దుర్తి : ఏపీ అంగన్వాడి వర్కర్స్,హెల్పర్స్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక వెల్దుర్తి అంగనవాడి ప్రాజెక్టు నాయకురాలుగా ఉన్న ఎస్ చాందిని కర్నూల్ జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా సుజాత సహాయ కార్యదర్శిగా ఈదమ్మ,సాలమ్మను ఎన్నుకున్నారు. వెల్దుర్తి క్రిష్ణగిరి టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ తరపున హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు చాందిని మాట్లాడుతూ ఏపీ అంగన్వాడి వర్కర్స్ సమస్యలను, పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఏఐటీయూసీ తరపున మండల అధ్యక్షుడు మాధవ్ స్వామి నూతనంగా ఎన్నికైన జిల్లా సభ్యులందరికీ అభినందనలు తెలిపారు.

యువత క్రీడల్లో రాణించాలి
ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

విశాలాంధ్ర - ఆస్పరి : యువత క్రీడల్లో రాణించాలని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ములగుందం గ్రామంలో శ్రీ దస్తగిరి స్వాముల వారి 268వ ఉరుసు మహోత్సవాన్ని పురస్కరించుకుని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మండలంలో ఎంతోమంది క్రీడాకారులు ఉన్నారని, అయితే వారికి సకాలంలో ప్రోత్సాహం అందక క్రీడాస్ఫూర్తి తగ్గుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం గెలపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. కైరిప్పల జట్టుకు మొదటి బహుమతిని దాత ఆదోని శ్రీ శారద నికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ ఆవుల వరప్రసాద్ రూ.5 వేలు, ఆరేకల్లు జట్టుకు రెండవ బహుమతిని దాత వైయస్సార్సీపి నాయకుడు గవిగట్టు కరుణాకర్ రూ.3 వేలు చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐవైఎఫ్ నాయకులు గిరి, దస్తగిరి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

యునివర్శిటీ అభివృద్ధికి పాటుపడాలి

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : రాయలసీమ విశ్వవిద్యాలయ పబ్లిక్ రిలేషన్ అధికారులుగా వర్సిటీ తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ వి. రవిశంకర్, సైన్స్ కళాశాల జూనియర్ అసిస్టెంట్ జి.సుధీర్ బాబులను నియమించినట్లు రిజిస్టర్ డాక్టర్ నాగుల అంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. యూనివర్సిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు విద్య విషయక కార్యక్రమాలను ఎప్పటికప్పుడు జిల్లా ప్రజలకు అందించవలసిందిగా నూతన పిఆర్ఓ లను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి సుదీర్ ప్రేమ కుమార్ ఆదేశించినారు. అదేవిధంగా యూనివర్సిటీ ప్రతిష్ట పెరిగే విధంగా జిల్లాలో ప్రతి ఒక్కరు ఉమ్మడి కర్నూలు జిల్లాలో విద్యాభివృద్ధికి అందరూ కలిసి రావాలని వీసీ పిలుపునిచ్చారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 27, ఫిబ్రవరి 2024

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నత స్థాయికి చేరుకోవాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : విద్యార్థులు పరీక్షలలో క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అనంత విద్యాసంస్థల ప్రిన్సిపాల్ అనంత రామసుబ్బారెడ్డి అన్నారు. పట్టణంలోని అనంత విద్యాసంస్థలలో సోమవారం జూనియర్ ఇంటర్ మరియు జూనియర్ డిగ్రీ విద్యార్థిని, విద్యార్థులు సీనియర్ విద్యార్థిని, విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వచ్చే నెల ఒకటవ తేదీ నుంచి జరగనున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు ప్రణాళిక బద్ధంగా చదివి.. బాగా రాసి మంచి మార్కులు సాధించి అటు తల్లిదండ్రులకు ఇటు కళాశాలకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి ప్రణాళికతో చదివితే ఏదైనా సాధించవచ్చు అన్నారు. విద్యార్థిని, విద్యార్థుల మానసిక వికాసానికి, అభ్యున్నతికి ఎప్పుడు సంసిద్ధంగా ఉంటామన్నారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

హెూరాహెూరీగా సాగిన వాలీబాల్ టోర్నమెంట్

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని నూరాణి మసీదు ఏరియాలో వసీం ట్రేడర్స్ సమీపంలో గల మైదాన ప్రాంతంలో వాలీబాల్ టోర్నమెంట్ హెూరాహెూరీగా సాగుతున్నది శిరివెళ్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాయక్ మహమ్మద్ వసీం అధ్యక్షతన జరుగుతున్నటువంటి వాలీబాల్ టోర్నమెంట్ లో సుమారు 15 జట్లు తలపడుతున్నాయి.ముందుగా ఎంపీపీ వసీం గారు టోర్నమెంట్ ను లాంచనంగా ప్రారంభించి క్రీడాకారులు స్నేహపూర్వక వాతావరణం లో ప్రతిభా పాటవాలు ప్రదర్శించి క్రీడా స్ఫూర్తిని నింపాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా హెూరాహెూరిగా సాగిన టోర్నమెంట్లోప్రథమ స్థానంలో నిలిచిన గవర్నమెంట్ కు 5000 ద్వితీయ స్థానంలో నిలిచే జట్టుకు 3000 జూనియర్ జట్లు విన్నర్ కు 2000 ప్రైజ్ మనీనీ ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం చేతుల మీదుగా పంపిణి చేశారు.ఎంతోమంది క్రీడాకారులు యువకులు ఉత్సాహవంతులు, ఉన్నటువంటి శిరివెళ్ల మండలంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న సందర్భంగా క్రీడాకారుల నుండి విశేష స్పందన లభించింది. వాలీబాల్ టోర్నమెంట్ లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ భర్త నాయక్ ముజఫర్ హుస్సేన్, శిరివెళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర,యర్రగుంట మేజర్ పంచాయతీ సర్పంచ్ అయ్యలూరి శుభాన్ వలి, శిరివెళ్ల మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ బసాపురం ఇంతియాజ్, మీర్జా నూర్ బాషా, నాయక్ జావిద్, పెసరాయ్ రఫీ, ముల్ల ఖాజాభీర్, ఖాద్రీ జావెర్ మస్తాన్,ఇతర ప్రముఖులు నాయకులు క్రీడాకారులు యువకులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.వాలీబాల్ టోర్నమెంట్ తిలకించేందుకు క్రీడా అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను వీక్షించడం జరుగినది.

యాగంటీశ్వరుడికి పల్లకి సేవ

విశాలాంధ్ర-బనగానపల్లె : మండల పరిధిలోని యాగంటీ క్షేత్రంలో వెలసిన యాంగటీశ్వరుడికి సోమ వారం సందర్భంగా ఆలయ కార్యనిర్వ హణాధికారి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పల్లకిసేవ నిర్వహించారు. అనంతరం ఉమామహేశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు.కార్యక్రమంలో చైర్మన్ బుచ్చిరెడ్డి, సర్పంచు బెడదల మహేశ్వర్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు లోకనాథ్ శర్మ, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

25 సార్లు రక్తదానం చేసిన యువ నాయకుడు

విశాలాంధ్ర - హెూళగుంద : మండలంలోని ఎల్లార్తి గ్రామ యువ నాయకుడు ఎస్కే గిరి 25 సార్లు రక్తదానం చేశాడు. బెల్డోనకు చెందిన గర్భిణీ వసంతమ్మకు బి నెగిటివ్ రక్తం కావలసి ఉండగా యువ నాయకుడు కు సమాచారం ఇవ్వడంతో గుంతకల్‌లోని గోపి బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేశాడు. గిరి మాట్లాడుతూ రక్తం పొలాల్లో పండదని ఫ్యాక్టరీలో ఉత్పత్తి కాదని మనుషుల్లో ఉత్పత్తి అయ్యే రక్తాన్ని ఆపదలో ఉన్న వారికి ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. తాను 25 సార్లు రక్తదానం చేశానని ఆరోగ్యంగా ఉన్నానని రక్తదానం చేయడం వల్ల అనారోగ్యం పాలవుతున్నారని దుష్ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. కార్యక్రమంలో మరి మల్ల, హనుమంతు, తిప్పయ్య, హసన్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల అభివృద్ధే లక్ష్యం -విరుపాక్షి



విశాలాంధ్ర - చిప్పగిరి : ముస్లిం మైనార్టీల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఆలూరు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త బుసినే విరుపాక్షి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన చిప్పగిరిలోని ఖాన్ ఇంజనీరింగ్ వర్క్ అధినేత, చిప్పగిరి కో ఆప్షన్ మెంబర్ సర్వర్ ఖాన్ ఏర్పాటు చేసిన ఆత్మీయ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలూరు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త విరుపాక్షి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని మైనార్టీలందరూ కలిసికట్టుగా ఉంటూ వైయస్ఆర్‌సీపీ విజయానికి కృషి చేయాలన్నారు. ఇందుకు స్పందించిన కోఆప్షన్ మెంబర్ సర్వర్ ఖాన్ మాట్లాడుతూ చిప్పగిరి మండల పరిధిలోని ఆయా గ్రామాలను ముస్లిం మైనార్టీ లందరూ కలిసి కట్టుగా ఉంటూ ఆలూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బు బుసినే విరపాక్షి విజయం కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో సత్తార్ ఖాన్, ఖాదర్‌బాషా, ముల్లా రఫీ, షబ్బీర్, రసూల్, ముస్తఫా, సమీర్, యూసఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వరస్వామి ఉత్సవాలకు తరలిరండి

విశాలాంధ్ర-బనగానపల్లె : మండల పరిధిలోని యాగంటిలోని ప్రముఖ శైవ క్షేత్రం మార్చి 7 నుండి 11 తేది వరకు ఉమామహేశ్వర స్వామి వార్ల కళ్యాణ, రథ,వసంతోత్సవ, తెప్పోత్సవములు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ బుచ్చిరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా మార్చి 8వ తేదీ శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా స్వామివార్ల కళ్యాణోత్సవం మరియు రేలాలే రేలా మరియు జబర్దస్త్ కార్యక్రమంలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, తిరుపతి దేవాదాయ శాఖ మల్టీ జోన్ 2 ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి, కర్నూల్ నంద్యాల దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్, సుధాకర్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉమామహేశ్వర స్వామి కృపకు పాత్రులు కాగలరని ఈవో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-బనగానపల్లె: పట్టణం లోని కొండపేట అతి పురాతన ఆలయం కొట్నాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం టీటీడీ సహకారంతో రూ. 6కోట్లతో నూతనంగా పున:ర్నిర్మాణ కార్యక్రమానికిఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డిలు భూమి పూజ నిర్వహించారు. ముందుగా అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శాశ్వతంగా వేద మంత్రాల మధ్య భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలో అతి పురాతనమైన శ్రీవెంకటేశ్వర ఆలయం నేడు శిథిలావస్థకు చేరుకోవడంతో నాటి టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి సహకారంతో ఆలయ పున: ర్నిర్మాణానికి రూ.6కోట్ల నిధులు మంజూరు కావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటసాని ప్రసాద్ రెడ్డి, కాటసాని తిరుపాల్ రెడ్డి, కాటసాని జయమ్మ ,ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ గాదం శెట్టి రవికుమార్ సతీమణి డాక్టర్ గీత, కాపుర పల్లె తులసి రెడ్డి ,యాగంటి దేవస్థానం పాలకమండలి చైర్మన్ తోటా బుచ్చిరెడ్డి, దీవెనమ్మ, నీలి శ్రీనివాసులు, సమరత సేవ సమితి జిల్లా అధ్యక్షుడు లాయర్ మాధవరెడ్డి, నల్లగట్ల వెంకటేశ్వర్లు పట్టణ గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి చదరంగం పోటీ విజేతలు

విశాలాంధ్ర - నంద్యాల ఆంధ్రప్రదేశ్ చెస్ సంఘం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో టెక్కేలోని నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జరిగిన జిల్లా స్థాయి చదరంగం పోటీలలో విజేతలకు ప్రముఖ ఎముకలు కీళ్ల నొప్పులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి సౌజన్యంతో పతకాలు, ట్రోఫీలు అందజేయడం జరిగింది. జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవంలో జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డా.రవికృష్ణ, ఎస్విఆర్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దినేష్‌రెడ్డి, టోర్నమెంట్ స్పాన్సరర్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డిలు ఆయా కేటగిరిల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలిచినవారు తమ గెలుపుస్థానాన్ని నిలబెట్టుకోవడానికి, విజయం అందుకొని వారు తదుపరి పోటీల్లో విజయాలు సాధించడానికి కోచ్‌ల పర్యవేక్షణలో నిత్య సాధన చేయడం ద్వారా క్రీడలలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు.

నిశ్చితార్థ మండపానికి భూమి పూజ నిర్వహించిన జగద్గురు కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి

ధార్మిక కేంద్రంగా మహానంది పుణ్యక్షేత్రం

విశాలాంధ్ర-మహానంది : మహానంది పుణ్యక్షేత్రం ధార్మిక కేంద్రంగా,అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని జగద్గురు కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి పేర్కొన్నారు.సోమవారం మహానంది క్షేత్రంలో మహానందీశ్వర స్వామివారికి విశేష అభిషేకము,శ్రీ కామేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన పూజ,కోదండ రాముల స్వాముల వారికి అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించారు.అనంతరం క్షేత్రంలో మహాశివరాత్రిలో స్వామివారి కళ్యాణ నిశ్చితార్థ మండపం కు సుమారు 30 లక్షల వ్యయంతో దాతలు గుండుపాపల మరియు గుండంపాడు గ్రామానికి చెందిన వారి సహకారంతో నిర్మించే మండపానికి పీఠాధిపతుల చేతుల మీదుగా భూమిపూజ నిర్వహించారు.సాయంత్రం కంచి పీఠాధిపతులు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి మీడియాతో మాట్లాడుతూ ధార్మిక అవసరాన్ని తీర్చే కేంద్రంగా మహానంది పుణ్యక్షేత్రం విరాజిల్లుతుందని అన్నారు.ప్రధానంగా కంచి కామకోటి పీఠం విద్య,వేదము,వైద్యము కొరకు సేవలు నిర్వహిస్తుందని అన్నారు. 1983 వ సంవత్సరంలో మహానంది క్షేత్రానికి కంచి పీఠం రావడం జరిగిందని అన్నారు.లోక కళ్యాణము కోసం విజయ యాత్రలో భాగంగా శ్రీశైలం పుణ్యక్షేత్రంలో కుంభాభిషేకంలో పాల్గొని మహానంది క్షేత్రానికి రావడం జరిగిందని అన్నారు.మహానంది పుణ్యక్షేత్రం ఎంతో విశిష్టత కలిగిన ఆలయమని అన్నారు. మహానంది పుణ్యక్షేత్రంలో నిర్వహించబోయే శిఖర ప్రతిష్ట కుంబాభిషేకము తేదీని త్వరలో నిర్ణయిస్తామని అన్నారు. 23 వ తేదీ ఫిబ్రవరి నెల 1967వ సంవత్సరంలో అప్పటి కంచి పీఠాధిపతి మహానంది క్షేత్రాన్ని సందర్శించడం జరిగిందని అన్నారు.రాయలసీమ ధార్మిక కేంద్రంగా ప్రాముఖ్యమైన పుణ్య క్షేత్రాల్లో శ్రీశైలం ,మహానంది, అహెూబిలం క్షేత్రాలలో విరాజిల్లితోందన్నారు. దేవాలయాల ద్వారా భక్తులకు అవసరమైన సంతృప్తి దొరుకుతుందని అన్నారు. క్షేత్రాలలో ధర్మ ప్రచారం, సత్సంగం, భజన,సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యా వరణ రక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.క్షేత్రానికి దగ్గరలో ఉన్న గ్రామాలలో నివసించే ఆదివాసులకు భక్తి భావం పెంచే విధంగా గ్రామాలలో వ్రతాలు,పూజలు,కళ్యాణాలు చేయించాలన్నారు.ప్రతి గ్రామంలో హిందూ ధర్మ ప్రచారం చేసే వ్యక్తి ఉండాలి అన్నారు.అదే విధంగా గ్రామాల్లో యువత పాశ్చాత్య సంస్కృతి వైపు వెళ్లకుండా హిందూ సాంప్రదాయాలు తెలిసే విధంగా ధర్మ ప్రచారాలు నిర్వహించి,కుటుంబము, సాంప్రదాయము,సంస్కృతి గురించి తెలియజేయాలన్నారు.క్షేత్రాలలో అన్నదానం,సేవా కార్యక్రమాలు,ధర్మప్రచారం,ధర్మ విద్య,యువతకు ఉపాధి లాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.రాయలసీమలోని ముఖ్యమైన క్షేత్రాల్లో చాలా అభివృద్ధి చెందుతున్న క్షేత్రం శ్రీశైలం కావున శ్రీశైల క్షేత్రానికి పక్కనే ఉన్నటువంటి మహానంది పుణ్యక్షేత్రం కూడా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు.భక్తుల సహకారంతో మహానంది ఆలయం అభివృద్ధి పథం వైపు సాగుతుంది అన్నారు.హైదరాబాదులో నూతన విజ్ఞానం,సంస్కృతి అందే విధంగా పాఠశాలలు ఏర్పాటు చేయబోతున్న మన్నారు. కాశీ క్షేత్రంలో 110 కోట్లతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది,ఒంగోలు ప్రక్కన 31 ఎకరాలలో సీబీఎస్ఈ స్కూల్ సంస్కృతి విద్య విజ్ఞాన కేంద్రంను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి ఏఈఓలు మధు,ఓ.వెంకటేశ్వర్లు,వేద పండితులు రవిశంకర్ అవధాని తదితరులు పాల్గొన్నారు.

పార్టీ వీడిన కార్యకర్తలు.. సొంతగూటికి వస్తే స్వాగతిస్తాం..!

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అక్క అఖిల ప్రియ గెలుపే నా గెలుపుగా ముందుకు వెళ్లి గెలిపించాల్సిన బాధ్యత నాపై వేసుకున్నానని తాలుకా టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని తమ స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థిగా తమ సోదరి భూమా అఖిలప్రియ కు టికెట్ ఇచ్చినందుకు టిడిపి అధినేత చంద్రబాబు, నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. టికెట్ కేటాయింపు విషయంలో తమకు మొదటి నుంచి ఎలాంటి సందేహం లేదన్నారు. తప్పుడు ప్రచారం వల్ల కార్యకర్తలలో అయోమయం నెలకొని ఉండేదన్నారు. ప్రస్తుతం టికెట్ కేటాయింపుతో నాయకులు, కార్యకర్తలు తమకు శుభాకాంక్షలు తెలుపుతున్నారన్నారు. చంద్రబాబు, లోకేష్ లు తమ కుటుంబం పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అక్క గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. తాను వేరు .. అక్క వేరు కాదన్నారు. అందరి సహకారంతో ఆళ్లగడ్డలో టిడిపి జెండా ఎగరవేస్తామన్నారు. గతంలో పార్టీ విడిన వారు తిరిగి పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తామన్నారు. నా వద్దకు వస్తే నేరుగా మాట్లాడి పార్టీలో చేరితే అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. వైకాపా పాలనలో అధికంగా నష్టపోయింది యువతే అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా నిరుద్యోగులుగా మార్చిన ఘనత వైకాపా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఫీజు రియంబర్స్మెంట్, విదేశీ విద్యను సక్రమంగా అమలు చేయక విద్యార్థులకు విద్యను దూరం చేశారన్నారు. యువత స్వచ్ఛందంగా వచ్చి ఓటు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, చంద్రబాబుపై నమ్మకం ఉంచి టిడిపి గెలుపుకు కృషి చేస్తున్నారన్నారు. ఏది ఏమైనా అందరి సహకారంతో ఆళ్లగడ్డ లో తెలుగుదేశం జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

పోలింగ్ స్టేషన్ మార్పుకు పరిశీలన

విశాలాంధ్ర - సి.బెళగల్ : పోలింగ్ స్టేషన్ మార్పు కొరకు ఆర్డీవో శేషిరెడ్డి సోమవారం పోలింగ్ స్టేషన్ గదిని పరిశీలించారు. సోమవారం మండల పరిధిలోని పోలకల్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న టువంటి141 పోలింగ్ స్టేషన్ గది వెలుతురు సరిగా లేక గది కూడా చిన్నదిగా ఉండడంతో ఇబ్బందులు ఉంటాయని ఆ గదిని మార్చడం కొరకు పోలింగ్ స్టేషన్ ను రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శేషి రెడ్డి పరిశీలించడం జరిగింది. గ్రామపంచాయతీ కార్యాలయం బదులుగా స్పెషల్ స్కూల్ నాలుగో తరగతి గదికి మార్పు కొరకు ప్రతిపాదనలు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేషిరెడ్డి వెంట డిప్యూటీ తహశీల్దార్ కృష్ణమూర్తి, పొలకల్ గ్రామ విఆర్వోలు మహమ్మద్ రఫీ, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

గోకారుమియ్య దర్గ భూమి పూజ

విశాలాంధ్ర - గోనెగండ్ల : మండల పరిధిలోని అలువాలలో గోకారు మియ్య దర్గకు గ్రామపెద్దలు ఆర్ ప్రమోద్ కుమార్ రెడ్డి,ఆర్ హనుమంత రెడ్డి,ఆర్ వెంకట్రామిరెడ్డి, సర్పంచ్ డాక్టర్ భాషా,బారిక బజారిలు భూమి పూజ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గోకారుమియ్య దర్గ మొదట్లో దర్గ చిన్నది గా ఉండటంతో దాని దర్గ విస్తీర్ణం పెంచి నూతనంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు.అందులో బాగంగా గోకారుమియ్య తాత మాకుల దైవం, గ్రామంలో కూడా నిత్యం ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో కుర్వ లక్మన్న, రంజాన్, నత్తి ఖాసిం,అలి భాషా, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వైభవంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-పెద్దకడబూరు : మండల పరిధిలోని కంబదహాల్‌లో వాల్మీకిసంఘం ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం సోమవారం ఘనంగా జరిగింది. వాల్మీకి మహర్షి విగ్రహానికి వైసీపీ రాష్ట్ర యువ నాయకులు ప్రదీప్‌రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, వెంకటేశ్, రామకృష్ణ, పరమేష్, మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డి, టిడిపి రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, ఉలిగయ్య, రాఘవేంద్ర రెడ్డి, రామకృష్ణారెడ్డి, ముత్తు రెడ్డి, రామిరెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ లక్ష్మన్న లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగు జాడలలో నడవాలని కోరారు.

ఎమ్మిగనూరు టీడీపీ అభ్యర్థిగా బీవీ జయనాగేశ్వరరెడ్డికే కేటాయించాలి

విశాలాంధ్ర - గోనెగండ్ల :మండల కేంద్రమైన గోనెగండ్లలో స్థానిక టిడిపి కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ బీవీ వర్గీయులు మండల కన్వీనర్ నజీర్ సాహెబ్, గాజులదిన్నె హనుమంతు, రమేష్ నాయుడు, కృష్ణం నాయుడు, రంగస్వామి నాయుడు, తిరుపతయ్య మాట్లాడుతూ టిడిపి అభ్యర్థిగా బీవీ జయ నాగేశ్వర్ రెడ్డికే ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.ఎమ్మిగనూరు నియోజకవర్గం టిడిపి గడ్డు పరిస్థితిని ఎదుర్కొని పరాభవం చెందడం ఖాయమని బీవీ వర్గీయులు తెలిపారు.చంద్రబాబు నాయుడు ఒక విజనరీ వ్యక్తి గా పునరాలోచన చేయాలన్నారు. బీసీ రెడ్డిగా బీసీల ఎదుగుదలకు పాటుపడిన వ్యక్తిగా బీవీ కుటుంబానికి దక్కిందన్నారు. వారిని కాదని టికెట్టు ఎవరికి కేటాయించిన ఓటమిని చవిచూస్తారని టిడిపి బీవీ వర్గీయులు పార్టీ అధిష్టానాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో కోత్తంటి పక్కుర్ ద్దీన్, భారతం రహామ్ తుల్లా, డీలర్ పక్కుర్ ద్దీన్, ఎస్ వి బాల కృష్ణ,పాల్గొన్నారు.

ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి-ఆదోని ఎన్నికల అధికారి

విశాలాంధ్ర - ఆదోని : ఎన్నికల విధులు పై అప్రమత్తంగా ఉండాలని ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఎప్పుడు వచ్చినా అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల విధులపై ఎన్నికల కమిషన్ ఆదేశించిన అంశాలను క్షుణ్ణంగా చదివి వాటి అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల ఆదేశాల మేరకు ఎం.సిసి, ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ ఎస్.టి, వి.వి.టి. వి.ఎస్.టి టీములు పూర్తి స్థాయిలో శిక్షణ పూర్తి చేసుకొని ఎన్నికలకు సంసిద్ధం కావాలన్నారు. మార్చి 1 తేది లోపు సెక్టోరల్ మరియు రూట్ ఆఫీసర్లకు వాహనాలకు సంబంధించిన ప్రక్రియ నివేదికలు పూర్తి చేయాలని ఆర్టీవో నాగేంద్ర,ఆర్టీసి డిపో మేనేజర్ మహమ్మద్ రఫీలను ఆదేశించారు. ఈ సమావేశంలో కార్యాలయపు పరిపాలన అధికారి శేషయ్య, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేర్ వేణు సూర్య, డి.ఎల్.పి.వో శ్రీనివాస రాజు,గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఇంజనీర్ రవికుమార్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఆర్టీసీ డిపో మేనేజర్ మహమ్మద్ రఫీ, డి ఎల్ పి ఓ శ్రీనివాసులు, డిఎల్‌డివో నాగేశ్వర రావు, ఆర్టీవో నాగేంద్ర,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చేతన్ ప్రియ, తదితర అధికారులు పాల్గొన్నారు.

నిరుద్యోగులతో వైసీపీ ప్రభుత్వం చెలగాటం..!

విశాలాంధ్ర- మిడుతూరు : సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగుల జీవితాలలో వైసీపీ ప్రభుత్వం చెలగాటమాడుతుందని నంద్యాల జిల్లా టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మురళీమోహన్ , జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి దూదేకుల ఖాజావలి విమర్శించారు. సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి మాండ్ర శివానంద రెడ్డి మరియు గౌరు వెంకట రెడ్డి ఆదేశాల మేరక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తయినా కూడా ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండా కేవలం ఎన్నికలకు రెండు నెలల ముందు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులను ఓమోసం చేయడం కాదా ? అని ప్రశ్నించారు. కేవలం నామమాత్రంగా 6100 పోస్టులను నోటిఫికేషన్ ఇచ్చి అతి తక్కువ సమయం లో పరీక్ష నిర్వహించడం నిరుద్యోగులతో చెలగాటం ఆడడం కాదా అన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. గ్రూప్-2 లాంటి పోస్టులకు కూడా కేవలం 250 రూపాయలు ఫీజు పెడితే డీఎస్సీ అభ్యర్థులకు 750 రూపాయలు అప్లికేషన్ ఫీజు పెట్టడం నిరుద్యోగులను దోచుకోవడం నిజం కాదా వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగులను అవమానించే విధంగా ఫిష్ మార్టను, మటన్ మార్టను ,నూడిల్స్ లను ఉద్యోగాలుగా చూపించి అవమానిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఉద్యోగ అవకాశాలు లేక పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్లే పరిస్థితికి ఆంధ్రప్రదేశ్ దిగజారడం వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతగానితనం ఎద్దేవ చేశారు. ఆంధ్రప్రదేశ్లో ఉన్న నిరుద్యోగులు అందరూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మోసాలను గుర్తించి గడిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారు అదేవిధంగా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూడా వైసిపి పార్టీని ఓడించడానికి సిద్ధంగా ఉన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరుతున్నాం. తెలుగుదేశం పార్టీ గెలిచిన వెంటనే ఐదు సంవత్సరాల్లో దాదాపుగా 20 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసే విధంగా టిడిపి జనసేన మేనిఫెస్టోలో చేర్చడం జరిగింది .అంతేకాకుండా నిరుద్యోగులకు యువగళం నిధి ద్వారా నెలకు 3000 రూపాయలను ఇచ్చే విధంగా నారా చంద్రబాబునాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగిందని, భావితరాల భవిష్యత్తు బాగుపడాలంటే బాబు రావాలి అన్నారు .ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సలాం బేగ్,రాజు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

హలోమాల ఛలో బాపట్లని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : యస్ సి వర్గీకరణ కు వ్యతిరేకంగా బాపట్ల లో మూడవ తేదీన జరిగే మాలల సింహం గర్జనకు వేలాదిగా మాలలు రాష్ట్ర వ్యాప్తంగా తరలి రావాలని జై భీమ్ మాలమహానాడు రాష్ట్ర నాయకులు సి. రంగయ్య పిలుపునిచ్చారు.సోమవారం ఎమ్మిగనూరు పట్టణం లో జై భీమ్ మాలమహానాడు కార్యాలయం నందు సమావేశమై జై భీమ్ మాలమహానాడు రాష్ట్ర నాయకులు సి. రంగయ్య మాట్లాడుతూ ఇటీవలే వర్గీకరణ పై సుప్రీం తీర్పు వాయిదా వేయడం జరిగింది అని కేంద్రం అండదండ లతో గతంలో వేసిన కమిషన్లు జడ్జిమెంట్ లను పరిగణలోకి తీసుకోకుండా అత్యున్నత న్యాయ స్థానం ఏకపక్షంగా వ్యవహరించడం బాధాకరమని జైభీమ్ మాలమహానాడు రాష్ట్ర నాయకులు రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మాలల లో చైతన్యం చేయడానికి మాలమహాసభ జాతీయ అధ్యక్షులు మల్లెల వెంకట్రావు బాపట్ల లో నిర్వహించు మాలల సింహం గర్జన సభను వేలాదిగా మాలలు తరలి వచ్చి విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు మాల మల్లేష్ పరమేష్ తెలిపారు. మందకృష్ణ మాదిగ కేంద్రం అండదండలతో సుప్రీం లో పోరాటం చేస్తే మా మాలలు రాజ్యాంగ బద్దంగా పోరాటం చేస్తున్నారని రాష్ట్ర వ్యాప్తంగా మాలలు పోరాటం చేస్తున్న మల్లెల వెంకట్రావు చెన్నయ్య రామ్ ప్రసాద్ మరింత మందికి ఆర్థికంగా సహరిస్తే మాత్రం తప్పకుండ విజయం సాధిస్తారని యువదళం జిల్లా అధ్యక్షులు నల్లన్న బలరాం రాముడు ఆశభావం వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా తరుపున భారీ ఎత్తున బాపట్ల కు వెళ్తున్నట్లు మాలమహానాడు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమం లో రాజోలప్ప మల్లేష్ పరమేష్ నల్లన్న బలరాం రాముడు నర్సింహా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.